

# పున్నామ నరకం

సి. పాపారావు



కళ్ళల్లో చితిమంటల ఎరుపు అలానే ఉంది. అగ్ని పర్వతాలను గుండెల్లో బిగించినట్లు కన్నీళ్ళు లావాలా ప్రవహిస్తున్నాయి. నలభై ఏళ్ళు సహచర్యం చేసిన భాగస్వామి మూడు వారాల క్రితం చితిమంటల్లో బూడిదవుతుంటే పగిలిపోతుందనుకున్న గుండె ఎలా కొట్టుకుంటోందో అర్థం కావట్లేదు.

అంత్యక్రియలకు, ఆ తదుపరి కర్మకాండల కొచ్చిన బంధుమిత్రులు అంతా ఒక్కొక్కరే వెళుతూ తెలిపిన సానుభూతి మూగగా రోదించే మనస్సుని సమాధానపరచలేక పోతుంది. ఆవేదన కట్టలు త్రెగి కన్నీళ్లై వర్షిస్తుంది. ఆ కన్నీళ్ళల్లోనూ అనురాగం ప్రతిబింబించే ఆమె రూపమే. తను లేకుండా ఎలా బ్రతకగలడు?

ప్రతిక్షణం నీడలా తోడుండి, తన ఉనికే ఆమె అయి, సహచర్యం చేసిన ఆమె లోటును ఎవరు పూడ్చగలరు? నిజంగా తనలోను అంత ప్రేమ ఉంటే, ఆమె కన్ను మూసిన క్షణం తన గుండె ఎందుకు స్తంభించలేదు. బహుశ ఈ గుండెకు ప్రేమించబడటం తెలుసుగాని, ప్రేమించటం తెలియదేమో. స్త్రీకి పురుషుడికి ఉన్న తేడా అదేనేమో. స్త్రీ ప్రేమించటంలో అనుభూతి పొందితే, పురుషుడు ప్రేమించబడటంలో అనుభూతి పొందుతాడు. అందుకనే పురుషుడెప్పుడూ ప్రేమలో స్త్రీని జయించలేక పోతున్నాడు.

ఆమె అందించిన ఆ అనిర్వచనీయమయిన ప్రేమ జీవితానికి ఊపిరిపోసి, మనోధైర్యం ఇచ్చి, ఆశయాలకు రూపం కల్పించి, జీవితానికి అర్థం కల్పించింది. ఇంత గొప్ప భార్యని పొందావు. ఎంత అదృష్టవంతుడివోయ్ నువ్వు అని స్నేహితులంటుంటే తనెంత గర్వపడేవాడు. ఆ అదృష్టం ఎక్కడిప్పుడు. ఆ అదృష్టం కళ్ళముందే కాలి బూడిదవుతుంటే, ఆ మంటలనార్పేసి, తన ప్రాణాన్ని తీసి ఆమెకు ప్రాణం పోసి తను బూడిదవ్వాలనుకున్నాడు. తనకంత శక్తి లేదే?

రాఘవ మనస్సునిండా ఆమె ఆలోచనలు, జ్ఞాపకాలే. నలభై ఏళ్ళ క్రితం తనవాళ్ళను వదిలేసి, కులాంతర వివాహానికి సిద్ధపడి ప్రమద వచ్చేసిన రోజునుంచి ఆ నలభై ఏళ్ళ జీవితంలో ఘర్షణ వచ్చిన రోజంటూ లేదు.

తనా ఊరిలో ఉద్యోగం చేస్తూ అద్దెకున్న ఇంట్లో బావి దగ్గర స్నానం చేస్తూ మల్లెపూలు కోసుకుంటున్న ప్రమదను చూసిన క్షణం తలుచుకున్నప్పుడల్లా గుండె లయ తప్పుతూనే వుంటుంది.

మొదటి చూపులోని బెరుకుపోయి, పరిచయం పెరిగి ప్రణయంగా మారేసరికి ఒక వసంతం గడిచింది. ఆ సంవత్సరకాలంలో ఎదురుపడి మాట్లాడింది ఒక్కసారే. కులాంతరం అయ్యేసరికి భయపడి తల్లితండ్రులను ఒప్పించటాన్కి మరో సంవత్సరం గడిచిపోయింది. చివరకు ధైర్యం చేసి కట్టుబట్టలతో వచ్చిన ప్రమద మెళ్లో గుడిలో తాళికట్టి, రిజిస్ట్రారు ఆఫీసులో సంతకం చేసి బయటకొస్తూ మొదటిసారి ఆమె చెయ్యి పట్టుకొని బయటకు నడుస్తూ వేసిన ఏడడుగులు ఏడు జన్మాల బంధాలవ్వాలని మనస్సులోనే నాతిచరామి అంటూ ప్రమాణం చేసిన తను చివరికిలా ఆమెను చితిమంటకు వదిలేశాడు. ఏమయ్యింది ఆ రోజు చేసుకున్న మూగ ప్రమాణం?

ఆ క్షణంనుంచి ప్రమద భర్తే సర్వస్వం అయి బ్రతికింది. తనకు తల్లి, తండ్రి బంధువులు అందరూ అతనే అనుకొని తనని ఒక్క క్షణం విడవకుండా బ్రతికింది.

పెళ్ళయిన మూడేళ్ళకు వేదు పుట్టినప్పుడు, అబ్బాయికి మా నాన్నగారి పేరు పెడదామంది అని కోరిన కోర్కెను అతను కాదనలేకపోయాడు. తను పరిచయమయిన దగ్గర్నుంచి ఆమె కోరిన కోర్కె అదొక్కటే కనుక.

మన ఆర్థిక స్తోమతకు ఒక్కరికన్నా ఎక్కువ బిడ్డలు భరించలేమని, సర్దిచెప్పి మళ్ళీ 'పిల్లలు పుట్టకుండా తనే ఆపరేషన్ చేయించుకుంది. పిల్లలు పుట్టాక భార్యకు భర్తమీద అనుబంధం తగ్గి పిల్లలమీద పెరుగుతుందంటారు, కానీ, తన విషయంలో అలా ఎప్పుడూ జరగలేదు. కన్న కొడుక్కన్నా తనకే ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చేది. ఆమెకు ఎదుటివారికివ్వటమే తప్పించి ఎదుటివారి నుంచి ఆశించటం తెలియదు. అందువల్ల ఎప్పుడూ ఎవరినీ ఆశించేది కాదు. ఒక్కసారి తప్పించి, ఆ ఒక్కసారి కూడా ఆమె ఆశించింది తన కోసం కాదు. అతని కోసం. ఆ రోజు వేదు పెళ్ళయిన క్రొత్తలో కోడలు కాపురానికొచ్చిన ఓ సాయంత్రం కోడల్ని పిల్చి

"అమ్మా రమా! మరోలా అనుకోనంటే నాదో చిన్న కోరిక నేను ఉన్నా లేకున్నా మీ మావగారిని జాగ్రత్తగా చూసుకునే బాధ్యత నీది. నేను ఆయనకన్నా ముందు పోతే ఆయన్ని జాగ్రత్తగా చూసుకొంటానని మాటియ్యమ్మా!"

ఆ రోజు సంభాషణ తను మరచిపోయిన రోజు లేదు.

వేదు చదువు విషయంలో శ్రద్ధంతా ఆమెదే. వేదు పై చదువులకు తన నగల్ని అమ్మి ఫీజులు కట్టింది. వేదు ఇంజినీరయి అమెరికా వెళ్ళి సెటిలయిపోయినప్పుడు ఆమె బాధపడలేదు. తను దగ్గరున్నాడన్న ధీమాతో.

వేదుకు ఆ తర్వాత పెళ్ళవటం, ఓ కొడుకు పుట్టటం ఆమెకు సంతోషాన్నిచ్చినా, తన సాంగత్యం ఇచ్చిన సంతోషం ముందు అదే పాటికి సాటి రాలేదు. అమెరికా రమ్మన్నా ఒంటరిగా వెళ్ళటానికి సిద్ధపడలేదు. సంవత్సరానికి ఒక్కసారి కొడుకు, కోడలు, మనవడు వచ్చినా తనమీద నుంచి ధ్యాస తప్పించేది కాదు.

ఆమె ప్రేమ తన నీడలా తోడున్నట్లుండేది. ఇప్పుడామె లేని బ్రతుకు నిర్జీవంగా మారింది. ఇంకో రెండు రోజులకు వేదు కూడా వెళ్ళిపోతే తనిలా ఒంటరిగా జీవితాంతం ఎలా బ్రతకగలడు. భార్యలేని జీవితాన్ని అతనెప్పుడూ ఊహించలేదు. అకస్మాత్తుగా ఆమెకు గుండె పోటు వచ్చిన రోజే తనకు మొదటి సారిగా ఎడబాటు భయం కలిగింది. గుండె పోటుతో కోమాలోకి వెళ్ళిన ఆమె మళ్ళీ కళ్ళు తెరవలేదు. కళ్ళు తెరిస్తే ఎన్నో చెబుదామనుకున్నాడు. సంవత్సరాలుగా గుండెల్లో దాచుకున్న అనుభూతులు ఆమెకు చెప్పలేక తనలోనే మిగిలిపోయి తనతోనే కాలిపోతయ్యోమోనన్న దిగులు.


భవిష్యత్తంతా అయోమయంగా, అగమ్యగోచరంగా అస్థిరంగా అనిపిస్తోందతనికి. తనిలా ఒంటరిగా ఎలా బ్రతకగలడన్న భయం క్షణక్షణానికి.

అతని ఆలోచనలకు ఆటవిడుపు కల్గిస్తూ రామారావు ఆ గదిలోకి అడుగుపెట్టాడు. రామారావు అతని భుజం మీద చెయ్యి వేసి ఆప్యాయంగా నిమిరి పక్కన కూర్చున్నాడు.


"రాఘవా చావు బ్రతుకులు ఎంతో సహజమయినవి. మరణం తప్పదని తెల్సినప్పుడు దాన్ని విజ్ఞతతో ఎదుర్కోవాలి. ఇలా కృంగి

## నా సెక్రట్రీ సైతం...!

కొంతకాలం క్రితం ఓ ఆడపిల్లను దత్తత తీసుకుని తల్లయిన సుస్మితాసేన్ బాటలోనే ఆమె సెక్రట్రీ కూడా నడిచింది. ఆమె సెక్రట్రీ నీలమ్ కూడా ఓ పిల్లాడిని దత్తత తీసుకుందట. "ఆ పిల్లాడి ఆలనా



పాలనా ఇక నుంచి అన్నీ నేనే. నా నిర్ణయానికి మా మేడం గారే కారణం" అంటూ చెప్పుకొచ్చింది. అదే సమయంలో ప్రక్కనున్న సుస్మిత చిరునవ్వుతోనే సరిపుచ్చింది తప్ప మరేమీ మాట్లాడలేదు.



## బాప్‌రే బిల్‌గేట్స్

మైక్రోసాఫ్ట్ యజమాని బిల్‌గేట్స్ సంపద గురించి అందరూ అనేక రకాలుగా చెబుతారు. ఈయన గురించిన ఆసక్తికరమైన విషయాలు చదవండి.

1. ఒక సెకనుకి బిల్‌గేట్స్ సంపాదన $250 అంటే రూ. 11500- గంటకు రూ. 690000/- సంవత్సరానికి $7.8 బిలియన్లు అన్నమాట. (మొత్తం ఆస్తి 48 బిలియన్ డాలర్లు.)
2. ఆయన చేతి నుంచి ఒక $1000/- నోటు క్రిందపడితే దాన్ని ఏరుకోటానికి పట్టే 4 సెకన్లలో అంత ధనం సంపాదించగలడు.
3. అమెరికా దేశపు అప్పు అంతా కలిపితే $5.62 ట్రిలియన్ డాలర్లు. ఈ అప్పంతా బిల్‌గేట్స్ తీర్చాలంటే ఆయన 10 సంవత్సరాలలో తీర్చగలరు.
4. ఈయన ప్రపంచ జనాభాలోని ప్రతి మనిషికీ $15 విరాళంగా ఇచ్చినా, ఆయన దగ్గర ఇంకా $5 మిలియన్ డాలర్లు మిగులుతాయి. (23 కోట్ల రూపాయలు)
5. బిల్‌గేట్స్‌ని ఒక దేశంగా పరిగణిస్తే ప్రపంచంలో నున్న ఐశ్వర్యవంతమయిన దేశాలలో ఆ దేశం 37వ స్థానంలో ఉంటుంది.
6. బిల్‌గేట్స్ వయసు 49 ఏళ్ళు. ఆయన మరో 35 సంవత్సరాలు జీవిస్తాడనుకుంటే రోజుకి $6.78 మిలియన్ ఖర్చు పెడితేగానీ ఆయన స్వర్గం చేరుకునే లోగా ఖజానా ఖాళీ కాదు.
7. చివరిగా, ఈయన కనిపెట్టిన మైక్రోసాఫ్ట్ విండో సిస్టమ్ ఉపయోగదారులు తమ సిస్టమ్, భంగమయిన ప్రతిసారీ $1/ నష్టపరిహారముగా బిల్‌గేట్స్ మీద క్లైమ్ చేస్తే ఈయన 3 సంవత్సరాలలో దివాలా తీయవచ్చునని ఒక అంచనా!

**- వి.కె. మోహన్**

పోవటం మంచిది కాదు. ధైర్యంగా ఉండు".

రాఘవ అతని కళ్ళలోకి చూశాడు. కాని మాట్లాడలేదు.

"రాఘవా నాకు తెలుసు. మీ ఇద్దరి మధ్య అన్యోన్యత. ఒక విధంగా ప్రమద అదృష్ట వంతురాలు. తాను ముందుపోయి ఈ ఎడ బాటు గుండె కోతను తప్పించుకుంది. వృధ్యా ప్యంలో కలిగే ఎడబాటును తప్పించటానికే మగపిల్లలు కావాలనుకుంటారనుకుంటా. ఈ ఒంటరితనం ఒక నరకం. ఈ ఒంటరితనమే పున్నామ నరకం అనుకుంటా. దీన్ని తప్పిం చేందుకే పిల్లలు కావాలి. అంతేకాని మరణం తరువాత వెళ్లే నరకాన్నుంచి తప్పించేందుకు కాదు."

రాఘవ ఏమీ మాట్లాడకపోవటంతో అతనే మళ్ళీ అన్నాడు.

"వేదుకు కొద్దిరోజులు సెలవుపెట్టి ఉండ టానికి వీలవుతుందేమోనని అడగకపోయావా? వీలు కాకుంటే నువ్వొచ్చి కొద్దిరోజులు మా ఇంట్లో ఉండచ్చు కదా!"

రాఘవ ఇష్టంలేనట్లు తలూపాడు. ఎంత కాలమని ఒకరింట్లో ఉండగలడు. వేదయినా సెలవుపెట్టి ఎంతకాలం ఇంట్లో ఉండగలడు. తనకీ ఒంటరితనపు నరకం తప్పదు. ఇదేనేమో పున్నామనరకం. ఏ జన్మ పాపమో ఇది. ఆలోచనలు అతనిపై మళ్ళీ దాడి చేసినాయి.

* * *

ప్రక్కగదిలో ప్రయాణానికి సర్దుకుంటున్న వేదు, రమణలకు రామారావు మాటలు స్పష్టంగా వినిపించినాయి. అంతవరకూ అతను తల్లి తండ్రుల అనురాగం గురించి, తల్లి లేకుండా తన తండ్రి జీవితం ఒంటరిగా ఎంత దుర్భరం అవుతుందోనని కాని ఊహించలేదు. తాను నిర్ధాక్షిణ్యంగా తండ్రిని ఒంటరిగా వదిలేసి వెళ్ళటం అరాచకం అనిపిస్తోందతనికి.

రమ కళ్ళల్లోకి చూసిన వేదుకు ఆమెలో కూడా అవే ఆలోచనలు కనిపించినాయి. పదిహేను సంవత్సరాల అమెరికా జీవితంలో ఎంతో కొంత పొదుపు చేసుకోగలిగాడు. ఇద్దరి ఆదాయంతో మిగుల్చుకున్న డబ్బు ఇండి యాలో సుఖమయిన జీవితాన్ని ఇవ్వగలదు. గట్టిగా ప్రయత్నం చేస్తే మంచి ఉద్యోగం ఇక్కడా దొరక్కపోదు. ఒక్క నిర్ణయానికి వచ్చిన వేదు భార్యను సంప్రదించి తండ్రి ఉన్న గది లోకి వెళ్ళాడు.

రాఘవ వాలు కుర్చీలో కళ్ళు మూసుకొని ఆలోచిస్తున్నాడు. రామారావు అతని వంకే చూస్తున్నాడు. వేదు వచ్చింది రాఘవ గమ నించలేదు.

"నాన్నా" అన్న పిలుపుకు రాఘవ కళ్ళు తెరిచాడు. కళ్ళు తెరిస్తే కన్నీళ్ళు వర్షించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆ కళ్ళు దీనంగా శతాబ్దాల ఆవేదనను నిశ్శబ్దంగా భరిస్తున్నట్లున్నాయి.

"నాన్నా, మీకు తోడుగా ఇక్కడే ఉండి పోదామనుకుంటున్నాము నేను, రమా. ఇక్కడే ఏదో ఒక ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తాను. ఉద్యోగం కూడా త్వరలోనే దొరకచ్చు." అన్నాడు తండ్రి కళ్ళలోకి చూస్తూ.

"ఎంత చక్కటి నిర్ణయం వేదు. మీ అమ్మ ఎక్కడ ఉన్నా నిన్ను దీవిస్తుంది. మీ నాన్నకిప్పుడు కావల్సింది ప్రేమ, అనురాగం. అదే అతనికి కొండంత బలాన్నిస్తుంది. ఈ కష్టంనుంచి తప్పిస్తుంది. నువ్వు అమెరికాలో సంపాదించే డబ్బు నీ కన్నీ ఇస్తుంది కాని, మీ నాన్నను ఇవ్వలేదు కదా. దీన్ని త్యాగం అని నేననలేను. కాని ఇది ఒక తెలివైన నిర్ణయం. తల్లిదండ్రులకు బిడ్డల విలువ ఇప్పుడే తెలు స్తుంది. ఇప్పుడు బిడ్డలు తోడుండకపోతే వాళ్ళు ఉండి ఏం ప్రయోజనం. చాలా మంది యువకులు ఈ చిన్న విషయాన్ని అర్థం చేసు కోలేకపోతున్నారు. వాళ్ళు తండ్రులయి, వయసొచ్చాక తెలుసుకొనేసరికి ఓ జీవితకాలం లేటవుతుంది. డబ్బు వేటలో అనురాగాలను, అనుబంధాలను మరచిపోయి తల్లిదండ్రులను అశ్రద్ధ చేస్తున్నారు. రేపు వాళ్ళ బిడ్డలు కూడా తమలాగే అశ్రద్ధ చేయగలరని ఊహించ లేకపోతున్నారు. భవిష్యత్తులో బిడ్డల ప్రవర్తన ఇప్పటి మన ప్రవర్తనకు ప్రతిరూపం అవు తుందని తెలుసుకోలేకపోతున్నారు."

ఆవేశంగా అన్నాడు రామారావు. వేదు, రాఘవలకు ఆ మాటలు ముఖ్యం కాదు. ఇద్దరిలోనూ మనస్సు తేలికయిన అనుభూతి.

ఆ మూడు వారాల్లో మొదటిసారి రాఘవ కళ్ళల్లో కాంతిరేఖ చూసిన వేదు కళ్ళు చెమ్మగిల్లాయి.

*